కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు

కేటీఆర్‌ను కలిసిన యాదగిరి

వెల్దండ, జనవరి 3 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు యాదగిరి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భూ నిర్వాసితులను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

చారకొండ, జనవరి 3 : మండలంలో డీఎల్ఐ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఎలాంటి అపోహలకు గురి కావద్దని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని నూకలచింతవాడి తండాలో డీఎల్ఐ కాల్వ భూములను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూకలచింతవాడికతండాలో 44 ఎకరాలో కాల్వ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో ఎకరాకు ఇచ్చిన పరిహారం రూ. 5.50లక్షలు కంటే అధికంగా పరిహారం ఇప్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. తాము వ్యవసాయ భూముల మీదనే ఆధారపడి బతుకుతున్నామని, తమకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూములు కాల్వ నిర్మాణం చేపడితే ఎలా బతుకాలని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి, తుర్కలపల్లి సారగట్లమైసమ్మతల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సిరుసనగండ్ల ఆలయంలో భక్తులకు మరుగుదొడ్డి, ప్రహరీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, మాజీ జెడ్పీటీసీలు వెంకట్‌గౌడ్, భీముడు నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్ రాంగౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు శంకర్‌గౌడ్, జైపాల్, రవినాయక్, సాయికుమార్, శివ, సహదేవ్, దశరథం, శ్రీపతిరావు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, జనవరి 3 : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని బిజినేపల్లి, తిమ్మాజిపేట మండలాలకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బొట్టుపెట్టి.. స్కూల్‌కు రావాలని పిలుపు

- సింగోటంలో ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయులు

బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయురాలు

కొల్లాపూర్, జనవరి 3 : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నాయని, ఇంకా ఏమైనా అవసరమైతే బడికి వచ్చి తల్లిదండ్రుల సమావేశంలో చెప్పాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆహ్వానం పలుకుతున్నారు. సింగోటం గ్రామ జెడ్పీ, ప్రైమరీ పాఠశాలల్లో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ రూ. 70.80 లక్షల తో ఆధునీకరించారు. భవనాలు కార్పొరేట్ స్థాయి పాఠశాలలను తలపిస్తున్నాయి. అయితే సోమవారం గ్రామంలో రూ.కోటీ 43 లక్షలతో పబ్లిక్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు మంత్రి జూపల్లి, కలెక్టర్ సంతోష్ వస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు పాఠశాలల్లో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు బొట్టుపెడుతూ వినూత్నంగా ఉపాధ్యాయులు ఆహ్వానిస్తున్నారు. ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ వెంకటస్వామి సమక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. బడులను ఆదర్శంగా నిలిపేందుకు సలహాలు స్వీకరించి మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ కార్యక్రమం తలపెట్టినట్లు ప్రధానోపాధ్యాయులు గోవింద్‌గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, మహమద్, షఫీ, మహిళా టీచర్లు పార్వతి, చంద్రకళ తెలిపారు.

PUBLIC NOTICE

It is here by informed to General public, My Client Basa Venkata Swamy S/o. Chandraiah, aged: 60 years, occ : Business R/o. H.No. 1-77/1, Raghupathi peta village, Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State is the owner and possessor of Open Plots Nos. 102,103 consisting an total admeasuring 275 Sq.Yards in Sy.No. 102, Situated at Kurmidda village Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State.. But on 22-12-2024 while he was attending his Bank Loan work at SBI, Kalwakurthy he was lost/mis-placed above Plots Original Registered Sale Deed vide Document No.1691/2008 even after his through search and efforts it was not traced out as such if anybody have seen or found the above mentioned Plots Original Registered Sale Deed vide Document No. 1691/2008 the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH, Advocate & Public Notary, Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist.
Cell: 9394825107,9110311077

మైనర్ బాలిక అదృశ్యం

- కేసునమోదు

లింగాల, జనవరి 3 : మండల కేంద్రానికి చెందిన ఓ మైనర్ బాలిక అదృశ్యమైన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై నాగరాజు తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఓ మైనర్ బాలిక స్థానిక ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తెలిపారు. రోజు వారి మాదిరిగానే గురువారం పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు బంధువుల ఇండ్లలో, చుట్టూ పక్కల వెతికి ఆచూకీ తెలియలేదన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHD OMER QUADRI** S/o **MOHAMAD ABDUL AKBAR HUSSAIN** H.No:19-61/1, Maruthinagar Colony, Achampet, Nagarkurnool Dist., I have changed my name from **MOHAMAD UMAR KHADRI** S/o **MOHAMMED ABDUL AKBAR HUSSAIN** vide affidavit date 04-10-2024 before Rajender Advocate & Notary, Achampet. **Passport No.W5059604.**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వెల్దండ : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

నాగర్‌కర్నూల్ : బొందలపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

కల్వకుర్తి : సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రతిఒక్కరూ సావిత్రీబాయి ఫూలే బాటలో నడవాలి

- కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ : జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్ రూరల్/టౌన్, జనవరి 3: బాలికలు, మహిళలు సావిత్రీబాయి పూలే బాటలో నడవాలని కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని గుర్తు చేసుకున్నారు. నాగర్‌కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని శేర్లింగంపల్లి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, నోడల్‌అధికారి కుర్మయ్య, అధికారులు షర్ఫోద్దీన్, వెంకటయ్య, శోభారాణి, వెంకటేశ్వర్లు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, ప్రధానోపాధ్యాయులు లత, సీపీఎం నాయకుడడు సురేశ్, నాయకులు సుభాష్‌బద్రీ, నాగరాజు, కుమార్, లక్ష్మి, శశికళ, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు కుర్మయ్య, ప్రధాన కార్యదర్శి బాలీశ్వర్, శ్రీనివాసులు, లింగంగౌడ్, నాగరాజుగౌడ్ ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 3 : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, రాచూర్ పీఎస్, ఏకలవ్య గురుకుల పాఠశాలల్లో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్, జనవరి 3 : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి భర్త జ్యోతిరావు పూలేతో కలిసి చదువుల తల్లి, జ్ఞానజ్యోతి సావిత్రీబాయి పూలే అడుగుజాడల్లో నడుద్దామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కల్వకుర్తి మండలం మార్చాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని వీబీస్ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు, కరెస్పాండెంట్ రాజు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్‌చైర్మన్ షాహెద్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, నాయకులు రాజేందర్, సైదులు, దుర్గాప్రసాద్, రవి, శివ, సూరి, శ్రీధర్, నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, మధన్‌మోహన్‌రావు, మల్లేశ్, రంగయ్య, శ్రీశైలం, లింగం, సత్యపాల్, కిశోర్, అంజి, గణేశ్, అంజి, సాయిరాం, తాజుద్దీన్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 3 : తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అ నంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ శెట్టి, జీహెచ్ ఎంలు ప్రేమలత, అమృత, ఉపాధ్యాయ సంఘ నాయకులు రమేశ్, నసీర్, జైపాల్‌రెడ్డి, సుధీర్, శ్రీనివాసులు, జకీ రోద్దీన్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచులు సంఘం మాజీ మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, స్వామి, సురేందర్, రాజు, సైఫోద్దీన్, నర్సింహ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 3 : ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చదువుల తల్లి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేశ్, చందన, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 3 : సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శమని, అదర్శనీయమని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బీసీ చైతన్య కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి సమాజానికి సావిత్రీబాయి అందరికీ ఆదర్శమన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, సత్యశిలాసాగర్, విజయ్, మనోహర్, తిరుపతయ్య, అల్లోజీ, రాజేందర్‌గౌడ్, వెంకటస్వామి, రామన్‌గౌడ్, మహేందర్, రాములు, మల్లేశ్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 3 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గోపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట/రూరల్, జనవరి 3 : విద్య గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతవ్యక్తి సావిత్రీబాయి పూలే జీవితం దేశానికి ఆదర్శమని పలువురు కొనియాడారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకోని శుక్రవారం అచ్చంపేట డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, సంస్థలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. అచ్చంపేట మండలం బోమ్మన్‌పల్లి పాఠశాలలో హెచ్ఎం మోతీరాం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని బలహీన వర్గాలకు చెందిన విద్యావంతులైన ఐదుగురు మహిళామణులు రామేశ్వరమ్మ, రజిత, వసంత, సువర్ణలను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సన్మానించారు. అలాగే అచ్చంపేట మండలం ఐనోల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతిలాల్, డాకులాల్, బిక్కురాథోడ్, తిరుపతయ్య, చంద్రునాయక్, గోపాల్, రేణుక, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సువర్ణ, నాయకులు శ్రీనివాసులు, బోడ్కనాయక్, నర్సింహ, సాయిబాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, జవనరి 3 : సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, ఎంఈవో ఝాన్సీరాణి, మాజీ జెడ్పీటీసీలు వెంకట్‌గౌడ్, భీముడునాయక్, బాల్‌రాంగౌడ్, లక్ష్మణ్, శివ, శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, జనవరి 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలతోపాటు ఉప్పల్‌పహాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వంగూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉప్పల్‌పహాడ్‌లో బీఆర్ఎస్ నేత నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల మధ్య పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగమయ్య, రమేశ్ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జనవరి 3 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం కొండయ్య, ఉపాధ్యాయులు కవితరాణి, యాదమ్మ, చంద్రకళ, శశికళ, మహేశ్వరి, పర్వాన, శంకరయ్య, పురుషోత్తం, శర్మ, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 3 : మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతిని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింహ, మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణయ్య, మాజీ సర్పంచ్ సత్యం, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, బుడగ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, జనవరి 3 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు మోతీ, అనురాధ, కమలలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరేందర్‌రెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 3 : కోడేరులోని బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల, సంఘాల నాయకులు ఆదిసోమనాథ్, లాలయ్య, శేఖర్‌యాదవ్, అబ్దుల్‌కరీం, శ్రీశైలం, యాపచెట్టులాలు, మిద్దెరాజు, ఆదిసాయిబాబు, లక్ష్మీకాంత్, రాముడు, రామకృష్ణ, రాజు, పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, జనవరి 3 : మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎంఎన్ ఉదయకుమార్ అధ్యక్షతన సావిత్రీ బాయి పూలే జయంతి నిర్వహించి ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే కొల్లాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్, గాంధీ ఉన్నత పాఠశాల బృందం మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహిళా ప్రధానోపాధ్యాయురాలు శోభారాణిని, మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్‌గౌడ్, శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, బాలయ్య, నారాయణ పాల్గొన్నారు.

హమాలీల సమస్యలను పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్ : సివిల్ సప్లయ్‌గోదాం ఎదుట ధర్నా చేస్తున్న హమాలీలు

నాగర్‌కర్నూల్, జనవరి 3 : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లయ్ హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల ఏరియా కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి, పెంచిన ధరలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చేసిన పోరాటాల ఫలితంగా బోనస్ రూ.7500 ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వడం లేదని, సమస్యలను అడిగితే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలను వృథా చేస్తున్న పాలకులు ఉత్పత్తి మూలమైన శ్రామికులను మరిచిపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేసి హమాలీ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు సుదర్శన్, చంద్రయ్య, శ్రీశైలం, వెంకటయ్య, నరేశ్, రాజు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, జనవరి 3 : ప్రభుత్వం నూతన రేట్ల పెంపు జీవోను విడుదల చేసి పెంచిన రేట్లను అమలు చేసి వారికి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చే శారు. శుక్రవారం కొల్లాపూర్ స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరసరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిరసన కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సివిల్ పాయింట్ అధ్యక్షుడు బురాన్, కురుమయ్య, గోపాలు, స్వామి, రాజు, లక్ష్మణ్, మైబు, రామదాసు, లింగస్వామి, మల్లేశ్, మహేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 3 : హమాలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శుక్రవారం రెండో రోజు కూడా బిజినేపల్లి సివిల్ సప్లయ్ కార్మికులు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రూ.6500 బోనస్ నుంచి రూ.7500లకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చి మూడు నెలలు కావస్తున్నా నేటికీ జీవో కూడా విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీశైలం, శంకరయ్య, సాయిలు, కృష్ణయ్య, శంకర్, మహేశ్, శివ, శ్యామలమ్మ పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

అమ్రాబాద్, డిసెంబర్ 3 : మండలంలోని మన్ననూర్ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఐటీడీఏ పరిధిలోని మాతా శిశు ఆరోగ్యం, ఎపడమిక్ బృందంలో చెంచుల ఆరోగ్య సంరక్షణకు కోసం పనిచేయుటకు అర్హులైన వైద్యాధికారుల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో రోహిత్‌గోపిడి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వైద్యాధికారి ఉద్యోగుల ఒకటి ఖాళీ అని అభ్యర్థులు ఎంబీబీఎస్/బీఏఎంఎస్/బీహెచ్ఎంఎస్ పూర్తి చేసి మెడికల్ బోర్డునందు ధ్రువీకరణ నమోదు అయి ఉండాలని అభ్యర్థులు స్థానిక మండల, జిల్లా వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, నెలకు గౌరవవేతనం రూ.52వేలు ఉంటుందని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు నమూనాలు పూర్తిచేసి తగు ధ్రువపత్రాలతో ఐటీడీఏ పీటీజీ చెంచు మన్ననూర్ కార్యాలయములో ఈనెల 8న సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

780 కిలోల నల్లబెల్లం స్వాధీనం

కల్వకుర్తి, జనవరి 3 : కల్వకుర్తి మున్సిపాలిటీలోని జయప్రకాశ్‌నగర్ తండా, భగత్‌సింగ్, రాంనగర్ తండాల్లో